# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



ఎల్‌ఓసి అందజేస్తున్న కాలె యాదయ్య

**షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం షాబాద్ మండలం చిన్నసోలిపేట్ గ్రామానికి చెందిన చరిత అనారోగ్యంతో చికిత్స నిమిత్తం రూ. 2లక్షల50వేల సీఎం ఆర్ఎఫ్ ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాంచంద్రారెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

**వార్త**

## మాజీ మంత్రి సబితారెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ డిమాండ్

**చేవెళ్ళ, జూలై 31, ప్రభాతవార్త** తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయ బిక్ష పెట్టింది సబితారెడ్డి కుటుంబమని, కాంగ్రెస్ పార్టీలో స్దానం కల్పించిన సబితారెడ్డిపై అనుచిత వాక్యలు చేయండం సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి సబితారెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రేస్ పార్టీకి సబితారెడ్డి అన్యాయం చేసిందని సిఎం రేవంత్‌రెడ్డి అనడం ఎంత వరకు ఎమంజసమన్నారు. రేవంత్‌రెడ్డిని కాంగ్రేస్ పార్టీలోకి తీసుకువచ్చి వర్కింగ్ ప్రెసిడెంట్‌ని చేసింది సబితారెడ్డి కుటుంబమని మర్చిపోయావా అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి తన మూలాలనఉ మరిచిపోయి మాట్లాడుతున్నారని, కాంగ్రేస్ పార్టీలోకి రేవంత్‌రెడ్డి తీసుకోవద్దని సీనియర్ నాయకులు వ్యతిరేకిస్తున్నప్పటికి సబితారెడ్డి మాత్రమే నీకు అండగా ఉన్న సంగతి మర్చిపోయావన్నారు. జిల్లాలో 25 ఏళ్ళుగా ఐదు సార్లు ఏమ్మేల్యేగా మూడు సార్లు మంత్రిగా ఓటమెరుగని నాయకురాలుగా ఏదిగిన సబితారెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. రేవంత్‌రెడ్డికి సిఎం పదవి రాగానే కళ్లు నెత్తికి ఎక్కాయన్నారు. సమస్యలపై నిలదీసిన నాయకురాలుపై అరోపణలు చేయడం మంచిది కాదన్నారు.



సభా ప్రాంగణలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కల్కర్ శషాంక్

## నేడు సిఎం రేంత్‌రెడ్డి మీర్ఖాన్‌పేటకు రాక

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శషాంక్

**కందుకూరు, జులై 31, ప్రభాతవార్త:** కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట గ్రామపరిధిలోని నెట్‌జిరో సిటి ప్రాంతంలో అగస్టు 1 వ తేదీ గురువారం సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వివిద అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్తాపనలు, అనంతరం జరుగబోయే పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శషాంక్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. గురువారం సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్‌ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్తాపన, మాడ్రన్‌స్కూల్, అడ్వాన్స్ టెక్నాలాజికల్ సెంటర్, ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్ మరియు కమ్యూనిటీ సెంటర్ ఏర్పాట్లకు శంకుస్తాపనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా జరిగే బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడడం జరుగుతుంది. టిజి ఐఐసి అధికారుల చేస్తున్నఏర్పాట్లను కల్కర్ శషాంక్ వారిని అడికి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పలు సూచనలు చేయడం జరిగింది కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాటు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్కర్ శషాంక్‌తో పాటు ఆర్డీఓ సూరజ్‌కుమా ర్‌టిజి ఐఐసి జెడ్ఎం శ్రవన్‌కుమార్, తహసీల్దార్ గోపాల్, విద్యుత్ ఎడిఎ వెంకట్‌నర్సింహ్మారెడ్డి, ఎఇఇ రమేష్‌తో పాటు ఆయాశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి



గ్రామస్థులతో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ముద్దెంగూడ గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన ఎర్రోనిగూడ గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గ్రామస్థుల చిరకాల కోరిక, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామానికి రోడ్డు వేస్తామని మధుసూదన్‌రెడ్డి గ్రామస్థులకు హామీ ఇచ్చారు. బుధవారం గ్రామస్థులను ఆయన కలిసి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా మంత్రితో మాట్లాడి త్వరలోనే గ్రామానికి రోడ్డును వేయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ముద్దెంగూడ మాజీ సర్పంచ్ కుర్వ జయమ్మసుదర్శన్, మాజీ ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, గ్రామస్థులు మల్లారెడ్డి, రఘురాంరెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, ఖాజామియాపటేల్, రవీందర్‌నాయక్, పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి, మల్లేష్, నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్‌రెడ్డి, రాఘవేందర్, సంజీవరెడ్డి, కిషోర్, మాణిక్యం తదితరులు ఉన్నారు.

## రైతు కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం



ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపిస్తున్న కృష్ణయ్య

**కొత్తూర్, జూలై 31, ప్రభాతవార్త :** ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రైతులకు రెండవ విడతలో భాగంగా లక్షన్నర వరకు రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని, కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు బుధవారం కొత్తూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య రైతుల ముఖాల్లో ఆనందం చూస్తున్నామని, హర్షిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు స్వీట్లు తినిపించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులను మోసం చేశారు. రైతులు ఎన్నో సంవత్సరాలుగా రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక మాటకు కట్టుబడి ఉండి రెండవ విడతలో లక్షన్నర వరకు రైతులకు రుణమాఫీ చేయడం ఆనందకరమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్

**పెద్దేముల్, జులై 31, ప్రభాతవార్త:** పెద్దేముల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి బుధవారం సందర్శించారు. స్థానిక సమస్యలపై తహసిల్దార్ కిషన్‌ను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ధరణి స్పెషల్ డ్రైవ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఉమాహారతి మాట్లాడుతూ కార్యాలయానికి ఆయా పనులపై వస్తున్న వారి పట్ల చిన్నచూపు చూడకుండ వారి సమస్యలను పరిష్కరించెందుకుకృషిచేయాలని సూచించారు. అనంతరం బుద్దారం గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌ను ఆమే సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజాపాలన, అంగన్‌వాడీ, గ్రామపంచాయతీలో చేపడుతున్న భవనాల పురోగతి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, పారిశుధ్యం తదితర అంశాలపై ఎంపిడివోలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు పొందేలా చూడాలన్నారు. మహాలక్ష్మి పథఖం ద్వారా గ్యాస్ సబ్సిడీ ,గృహ జ్యోతి ద్వారా విద్యుత్తు సున్నా బిల్లుకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిపొందుతున్న సంఖ్య ఎంత అనే వాటిపై దృష్టి సారించి వాటిని లబ్ధిదారులు పొందలేని పక్షంలో సాంకేతిక లోపాలను సరిచేసి వారం రోజుల్లో అర్హులైన వారికి పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏవేని సమస్యలు ఉంటే పరిష్కరించేందుకుగాను సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 20లోపు అంగన్‌వాడీలలో చేపడుతుననన మరమ్మతులు, పెయింటింగ్ పనులను పూర్తి అయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా వెంటిలేటర్లకు మెస్(జాలి)లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీలలో అసంపూర్తిగా ఉన్న వివిధ భవన నిర్మాణ పనుల వివరాలను సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టి పూర్తి చేసిన పనుల వివరాలతో పాటు పనులు చేపట్టక ముందు పూర్తి అయిన తర్వాత తీసిన ఫోటోలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ భూములను యుద్ధప్రాతిపదికన చదును చేసే విధంగా పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 37 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడివోలకు కలెక్టర్ సూచించారు. వేసవి కార్యచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు సంబంధించి చెల్లింపులపై ఆరా తీశారు. పనులు పూర్తి అయినప్పటికి చెల్లింపులో జ్యాప్యం ఎందుకని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తయిన వాటికి త్వరగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, సిపిఓ అశోక్ కుమార్, ఇంచార్జీ డిడబ్ల్యూఓ వెంకటేశ్వరమ్మ, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, డిఎల్పీఓలు సంధ్యారాణి, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి

## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలి : ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ఎక్కడ పనిచేసిన ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో సిబ్బంది సాధారణ బదిలీల లో భాగంగా బుధవారం 7 మంది ఎఎస్ఐలు,6 మంది హెడ్ కానిస్టేబుల్ ,49 మంది పోలిస్ కానిస్టేబుల్‌లకు జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్ సమావేశం ఏర్పాటు చేసి బదిలీ చేశారు. పోలీసు అధికారులు గతంలో పనిచేసని పోలీస్ స్టేషన్ వివరాలు, సీనియారిటీ లిస్ట్ ప్రకారం కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారికి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి జిల్లా పోలీస్‌కి మంచి పేరు తీసుకొని రావాలని, పోలీస్ అధికారులు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని ప్రజలకు మేము న్నామని భరోసా కల్గించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను ప్రశాంతమైన వాతావరణం కల్గించి వారికి పోలీస్ అధికారులు ఉన్నారనే నమ్మకం కల్గించాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడినడ, ఎఓ జోతిర్మనీ, డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ డివిపి రాజు, బి సెక్షన్ సూపరింటెండెట్ మోహనప్ప, జిల్లా పోలిస్ ప్రెసిడెంట్ అశోక్, ఎఎస్ఐ, హెచ్‌సి, పిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి

## మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



బ్యాంకర్ల సమావేశంలో రుణవార్షిక ప్రణాళికను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న సంబంధిత అధికారులు, బ్యాంకర్స్ దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త**

అర్హులైన రైతులందరికి లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి బ్యాంకర్లకు సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశం బ్యాంకర్లతో జరిగింది. రుణాలకు సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి, పిఎం విశ్వకర్మ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించటం వల్ల అంతరించి పోతున్న హస్తకళలకు జీవం పోసినట్లు అవుతుందన్నారు. ఈ స్కీమ్‌లో లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకుంటే ఆధార్, రేషన్‌కార్డులు జతచేసి గ్రామపంచాయతీల్లో ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. వాటిని జిల్లా స్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపుకార్డు పొందిన వారికి అవసరమైన ఉపకరణాలు, పిఎం విశ్వకర్మ పథకం ద్వారా మొదటి విడతగా 50వేలు రెండు, మూడు విడతలలో లక్ష, రెండు లక్షల రూపాయలు అందజేయటం జరుగుతుందన్నారు. లక్షసాధనలో వెనకబడిన బ్యాంకర్లు పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. పట్టణ ప్రాంతంలో మేడ్చల్ జిల్లాకు యువతకు ఉన్నత విద్యకు ఎక్కువ శాతం రుణాలు అందించటం జరుగుతుందన్నారు. రైతులకు పంటరుణాలు, టర్మ్‌లోన్స్, వ్యవసాయ అనుబంధ రుణాలు, విరివిరిగా అందించాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు పరిశ్రమలు, డిఆర్‌డిఓ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహని ర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు పేదలకు అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. చిరువ్యాపారులకు కూడ తమ జీవనోపాధి కోసం రుణాలు అందించాలని అన్నారు.

సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో రుణ ప్రణాళికలను అమలు చేయాలన్నారు. బ్యాంకుల్లో రుణాల ధరఖాస్తులు పెండింగ్‌లో లేకుండ చూడాలని ఆయన సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించటానికి బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. రుణాలు పొందిన వారు సకాలంలో తిరిగి చెల్లించే విధంగ అధికారులతో బ్యాంకర్లు సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పిం చాలన్నారు. రైతు రుణ మాఫీ పొందిన రైతులకు తిరిగి రుణాలు రెన్యువల్ చేయాలని బ్యాంకర్లకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎజిఎం లక్ష్మిశ్రావ్య, కెనరాబ్యాంకు డిజిఎం, లీడ్‌బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, ఆర్‌బిఐ అధికారి పల్లవి, నాబార్డు డిడిఎం పి.అఖిల్, కృష్ణకాంత్‌రాయ్, జిఎం డిఐసి రవీందర్, ఎస్సీకార్పోరేషన్ ఇడి బాబుమోజెస్, డిఎఓ మేరీరేఖ, ఉద్యానవనశాఖ అధికా రి, ఆయా బ్యాంకుల మేనేజర్లు, ఆర్‌బిఐ, నాబార్డుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన పోలీసులకు ఘనగా వీడ్కోలు



పదవి విమరణ పొందిన పోలీసులను సన్మానించిన సైబరాబాద్ జాయింట్ కమిషనర్ జోఎల్ డెవిస్

**చేవెళ్ళ, జూలై 31, ప్రభాతవార్త** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని సైబరాబాద్ జాయింట్ కమీషనర్ జోఎల్ డెవిస్ వెల్లడించారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీసులు బుదవారం పదవి విరమణ చేశారు. పదవి విరమణ చేసిన పోలీసులకు సైబరాబాద్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరేన్స్ హాల్‌లో బేనిఫీట్స్, పెన్షన్ పెపర్‌లను పోలీసులు కుబుంబాలకు సైబరాబాద్ జాయింట్ కమీషనర్ జోఎల్ డెవిస్ అందించారు. నిక్కచ్చిగా విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న పోలీసుల సేవలను కోనియాడారు. పోలీసులు పదవి విరమణ చేసిన రోజునే ప్రభుత్వం తరుపున రావాల్సిన బకాయిలను, బేనిఫిట్స్‌లను అందిస్తున్నామన్నారు. చేవెళ్ల ట్రాఫిక్ ఎస్ఐ విఠల్‌రెడ్డి, సిసిఆర్‌బి ఎస్ఐ గజేందర్, సిటిసి ఎస్ఐ లక్ష్మాన్ నాయక్, దుండిగల్ ఎఎస్ఐ చంద్రకళ, శంకర్‌పల్లి ఎఎస్ఐ పెంటయ్య, సిఎఆర్ హెడ్ క్వార్టర్ ఎఆర్ఎస్ఐ భీమ్ సింగ్, సిఎఆర్ హెడ్ క్వార్టర్ ఎఆర్ఎస్ఐ వెంకట్‌రెడ్డి, సిఎఆర్ హెడ్ క్వార్టర్ హెచ్‌సి రంగానాయకులు పదవి విరమణ చేశారు. పదవి విరమణ పోందిన పోలీసు అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ఎడిసిపి రవీచంద్రన్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి హమకార్, కోఆపరేటివ్ సోసైటి ఇంచార్జి మల్లేశం తదితరులు పాల్గోన్నారు.



జిల్లా బిసివెల్ఫేర్ అభివృద్ధి అధికారి కేశురామ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్‌లు

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### మేడ్చల్ జిలాల ఎస్ఎఫ్ఐ కమిటీ డిమాండ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త**

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టల్స్‌లో ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఎస్సీ, ఎస్టీ, బిసి వెల్ఫేర్ అభివృద్ధిల కార్యాలయాల్లో జిల్లా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి కేశురామ్‌కు, ఎస్సీవెల్ఫేర్‌లో సూపరిండెంట్ రవీందర్‌కు, ఎస్టీ ఆఫీస్‌లో ఎఒ పద్మజలకు వారు కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్బంగ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్, కళాశాలల్లో, గురుకుల స్కూల్స్, కళాశాలల్లో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలా చోట్ల అద్దె భవనాల్లో హాస్టల్స్ నడుపుతూ కనీస మౌళిక సదుపాయాలకు నోచుకోవటం లేదని అన్నారు. కళాశాలల హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్స్ దుప్పట్లు, గిన్నెలు, గ్లాస్‌లు, కంప్యూటర్స్, ఆట వస్తువులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఒక్క వార్డెన్‌కు రెండు, మూడు హాస్టల్స్ ఇన్‌చార్జిలు ఇవ్వటం వల్ల విద్యార్థులకు సౌకర్యాలు అందటంలో, చదువు విషయంలోనూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఖాళీలుగ ఉన్న వార్డెన్స్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. 2023మెను కాకుండ ధరలకు అనుగుణంగ 2024మెనును విడుదల చేసి అమలు చేయాలన్నారు. ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, ఎంపిలకు, ప్రభుత్వ అధికారులకు వేతనాలు పెంచుతారు కాని హాస్టల్స్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగ మెనును అమలు చేయరా అంటూ వారు విమర్శించారు. హాస్టల్స్ విద్యార్థులకు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని దోమతెరలను అందజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలా చోట్ల యూనిఫామ్స్, నోట్‌పుస్తకాలు ఇవ్వలేదని వారు అన్నారు. గురుకుల హాస్టల్స్‌కు స్వంత భవనాలను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్, గురుకుల కళాశాలలు, స్కూల్స్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్‌రావు, నాయకులు సుబ్బు, పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# నాగారం ట్రేడ్ లైసెన్స్ ఫీజును బ్యాంకులో జమచేయాలి



సిడిఎంఐ డైరెక్టర్ గౌతమ్‌కి వినతి పత్రం అందజేస్తున్న చంద్రారెడ్డి

**కీసర, జులై31, ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీకి సంబందించిన ట్రేడ్ లైసెన్స్ ఫీజును బ్యాంకులో జమ చేయాలని బుదవారం మున్సి పల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సిడిఎంఐ డైరెక్టర్ విపి గౌతమ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా చైరన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీకి ఖాతాలోకి రావాల్సిన 2023-24,2023-24 సంవ త్సరాలకు ట్రేడ్ లైసెన్స్ అమౌంట్ మొత్తాన్ని జమ చేసేందుకు సంబందిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీకి 1387 ట్రేడ్ లైసెన్స్ ఉందని 2023=24 సంవత్స రానికి 76 లక్షల 39 వేల 849 రూపాయలు 2023=24 సంవత్స రానికి ట్రేడ్ లైసెన్స్ ఫీజును వసూలు చేసిన తరువాత బ్యాంకు స్టేట్‌మెంట్‌ను చూసినప్పుడూ బ్యాంకు ఖాతాలో జమ కాలేదన్నారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజును మొత్తం నారాయణఖేడ్ మున్సిపాలిటీలో మ అయి నట్లు గుర్తించడం జరిగిందన్నారు. జవహర్‌నగర్ మున్సిపాలిటీ యొక్క ట్రేడ్ లైసెన్స్ ఫీజు మొత్తం నాగారం మున్సిపాలిటీ బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో జమ చేయబడిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులు 2022- 23లో 15 లక్షల 40 వేల 498,2023-24లో 71 లక్షల 26 వేల 728,2024-25 ఏప్రిల్ వరకు 3 లక్షల 43 వేల 445 రూపాయలు జమ చేయబడిందన్నారు. ఈ ట్రేడ్ లైసెన్స్ అమౌంట్ మొత్తం 90 లక్షల 10వ వేల 671 రూపాయలను నాగారం మున్సిపాలిటీ బ్యాంకు ఖాతా లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

## బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కావ్యగౌడ్



అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్యగౌడ్‌ను ఆరెస్ట్ చేసిన చేవెళ్ల పోలీసులు

**చేవెళ్ళ, జూలై 31, ప్రభాతవార్త** సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మహిళలపై అత్యాచారం చేసి హత్యలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్యగౌడ్ విమర్శించారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి అదేశాలతో మహిళలపై జరుగుతున్న హత్యలు, ఆత్యాచారాలను నిరసనగా ఆసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్యగౌడ్‌ను చేవెళ్ల పోలీసులు బుదవారం అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్టులు చేసిన బిజెపి నాయకులు భయపడమని, మహిళలకు అండగా ఉంటామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అడ్డుకోకుంటే పెద్ద ఎత్తున అందోళనలు ఉదృతం చేస్తామన్నారు. బిజెపి నాయకులను అరెస్టులు చేయడంను తీవ్రంగా ఖండించారు.

## రైలు కింద పడి యువకుడు మృతి

**షాద్‌నగర్, జూలై 31, (ప్రభాతవార్త) :** రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షాద్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం ఉదయం ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. షాద్‌నగర్ రైల్వే స్టేషన్ మాస్టర్ రాహుల్‌కుమార్ ఫిర్యాదు మేరకు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ డి. మల్లేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. మృతుడు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు గలవాడని, మృతుడు గ్రేకలర్ రెన్‌కోర్టు, గ్రీన్ కలర్ టీషర్టు, బ్లూ కలర్ లోయర్ కుడిచేతికి రాగి ఉంగరం ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో భద్రపర్చడం జరిగిందని, వివరాలు తెలిసిస్తే రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని వారు సూచించారు.

## చట్ట ప్రకారం పదోన్నతి కల్పించకపోతే లోకయుక్తలో ఫిర్యాదు చేస్తా

### -దివ్యాంగ టీచర్ సిఎంకు విజ్ఞప్తి

**సైఫాబాద్, జులై 31 ప్రభాతవార్త:** హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తుంగలో తోక్కి నిబంధనలకు వ్యతిరేకంగా ఇద్దరు టీచర్లకు పదోన్నతులు కల్పించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని దివ్యాంగ టీచర్ బుర్రా శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో సిఎం వారిపైన చర్యలు తీసుకోకపోతే లోకయుక్తలో ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. రోస్టర్ నిబంధనలను ఉల్లంఘించి హైదరాబాద్ జిల్లా డిఇఓ రోహిణి కేస్జీటి టీచర్లు కూతాడి వనిత, గగులోతు ప్రసాదరావుకు పదోన్నతులు కల్పించారని, రోస్టర్ పద్ధతి ప్రకారం తనకు పదోన్నతి రావాల్సి ఉందని, ఆ ఇద్దరు టీచర్ల పదోన్నతులను రద్దు చేసి తక్షణమే తనకు పదోన్నతి కల్పించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోగా పదోన్నతి కల్పించకపోతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, రోహిణిపై లోకయుక్తలో ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

### వ్యవసాయ కూలీలకు కూడా బ్యాంక్ రుణమాఫీ చేయాలి

#### -ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వడ్లమూరి కృష్ణస్వరూప్

**సైఫాబాద్, జులై 31 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కేవలం రైతులకు మాత్రమే రుణమాఫీ కాకుండా వ్యవసాయ కూలీలకు కూడా బ్యాంక్ రుణమాఫీ చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. రైతుల ముసుగులో భూస్వామ్య వర్గంకు కూడా ప్రభుత్వం ప్రజా ధనాన్ని ధారదత్తం చేసిందని ఆరోపించారు. వాస్తావానికి వ్యవసాయం చేసి పంటలు పండించేది వ్యవసాయ కూలీలేనని, వీరంతా దళిత బహుజన సామాజిక ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గమని, ఎంతో శ్రమతో వ్యవసాయ ఉత్పత్తులను సాధించేది వ్యవసాయ కూలీలేనని ఆయన స్పష్టం చేశారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వడ్లమూరి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు కూలీలను గుర్తించాలని, వారికి గ్రామ స్థాయిలో గుర్తింపు కార్డులు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. కనీసం ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్ నుంచి ఈ వర్గాలకు చెందిన రైతు కూలీల బ్యాంక్ రుణాలు తక్షణమే మాఫీకి చర్యలు చేపట్టా లని, అలాగే సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేయాలని ఆయన సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలను డిమాండ్ చేశారు.

## కెటిఆర్, వివేకానంద్‌ల వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

### -తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న గడప శ్రీహరి

**ముషీరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద్ లు ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఏ గ్రూప్‌లో చేర్చాలంటూ చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి డిమాండ్ చేశారు. బుధవారం కవాడిగూడలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 30లక్షల మంది గంగపుత్రుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యాఖ్యలు చేయటం దారుణమన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి బీఆర్ఎస్ రాజకీయం చేస్తూ గంగపుత్రులను ఎదగనీయకుండా మోసం చేసిందని ఆరోపించారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా ముదిరాజ్‌లకు మద్దతుగా, గంగపుత్రులను నష్ట పరిచేవిధంగా వారు వ్యాఖ్యచేయటం తగదని అన్నారు. తక్షణమే వారి మాటలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షం బీఆర్ఎస్ నేతలు ఏ కార్యక్రమాలలో పాల్గొన్నా గంగపుత్రులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బాగయ్య, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షులు అంబటి మల్లయ్య, సుధాకర్ గంగపుత్ర, గడప శంకర్, దీటి సత్యనారాయణ, పాల్గొన్నారు.

### సిఎంకు తెలంగాణ సాంస్కృతిక సారధి కృతజ్ఞతలు



కార్యవర్గ సమావేశంలో శ్రీనివాస్, యశ్‌పాల్, చంద్రప్రకాష్, జలజ తదితరులు

**రవీంద్రభారతి, జులై 31 ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు పిఆర్‌సి పెంచినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి తెలంగాణ సాంస్కృతిక సారధి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సారధి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సారధి అధ్యక్షుడు అభినయ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకభూమికను పోషించిన కళాకారులలో 583మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించగా గత 9 సంవత్సరాలుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ప్రభుత్వ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేస్తున్నామని తెలిపారు. మా సేవలను గుర్తించి ప్రభుత్వం 30శాతం నెలజీవం పిఆర్‌సిని కేటాయించి పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సంస్థ డైరెక్టర్ డా. మామిడి హరికృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ప్రభుత్వ 6 గ్యారెంటీలపై సారధి రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించేందుకు మంత్రులను ఆహ్వానించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో సారధి ప్రధాన కార్యదర్శి యశ్‌పాల్, ఉపాధ్యక్షులు శ్రీను, అంబటి వెంకన్న, కోశాధికారి బి.చంద్రప్రకాష్, మహిళా కార్యదర్శి జలజ, కార్యవర్గ సభ్యులు స్వప్న,విద్యానందచారి,క్రాంతి, సుధాకర్ పాల్గొన్నారు.

### అదృశ్యమైన గృహిణి

**తార్నాక, జులై 31 ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరులేని సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ గృహిని అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేష్ కథనం ప్రకారం. తార్నాక స్ట్రీట్ నెం.8 లో నివాసముండే నవీన్ బార్య ఈ నెల 26న భర్త ఇంట్లో లేని సమయంలో బయటకు వెళ్లింది. భార్య ఆచూకి కోసం వారికి తెలిసి వారి వద్ద గాలించినా ఆమె ఆచూకి దొరకలేదు. దీంతో ఆమె భర్త పిఎస్‌లో పిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### అదృశ్యమైన వృద్ధుడు

**నాచారం, జులై 31 ప్రభాతవార్త:** ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మైబెల్లి కథనం ప్రకారం. మల్లాపూర్ ఎన్ఎఫ్‌సి కాలనీకి చెందిన రాఘవరెడ్డి (92) ఈ నెల 27న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లి నాలుగు రోజులైనా ఇంటికి రాకపోవడంతో వారి బంధువులు, స్థానికంగా ఆచూకి కోసం గాలించారు. అయినా అతని ఆచూకి లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న బిడిఎఫ్ నాయకులు

**సైఫాబాద్, జులై 31 ప్రభాతవార్త:** కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించలేదని ఆరోపిస్తూ దళిత బహుజన ఫ్రంట్‌కు చెందిన అనేక మంది కార్యకర్తలు బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడం అన్యాయమన్నారు. చేవేళ్ళ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీల పథకాలకు నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకపోవడం దారుణమన్నారు. దళిత బంధు స్థానంలో అంబేద్కర్ భరరోసా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 12 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించి, బడ్జెట్‌లో దాని ఊసు ఎత్తకపోవడం, గత ఏడాది కన్నా బడ్జెట్ 18 కోట్లు తగ్గించి బడ్జెట్‌ను కేటాయించిందని ఆయన ధ్వజమెత్తారు. అలాగే కౌలు రైతులకు రైరతు భరోసా పథకం అమలుకు ఎలాంటి నిధులను ప్రభుత్వం కేటాయించలేదని ఆయన విమర్శించారు. ఈ నిరసన ప్రదర్శనలో ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నర్సింహ్మా, తిరుపతి, బాలు, పులి కల్పన, దాసరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సున్నంరాజ్ మోహన్

**అఫ్జల్‌గంజ్, జూలై 31ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గాను తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాని పురానాపూల్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్ తెలిపారు. డివిజన్ పరిధిలోని చిన్నబజార్, కబుతర్‌ఖానాతదితర బస్తీల్లో షాబాద్ బండల ఫ్లోరింగ్ పనులను చేపట్టారు. ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

#### -రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డా.రఘురామిరెడ్డి



**అత్తాపూర్ జూలై31, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డా.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరోగ్య కేంద్రం ఆవరణలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి ఇతర అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ, ప్రకృతి పరిరక్షణకి మొక్కలు విరివిగా నాటాలని ఆయన సూచించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకోవడానికి మొక్కల పెంపకాన్ని ఉద్యమస్ఫూర్తితో చేపట్టాల్సిన అవసరం ఉందని రఘురామిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ వన మహోత్సవంలో వేప, రావి, ఫ్లమేరియం వంటి సుమారు 150 మొక్కలు నాటినట్లు తెలిపారు.

### పదవీ విరమణ పొందిన హబిబ్ ఖాన్‌కు సన్మానం



**అత్తాపూర్ జూలై31, ప్రభాతవార్త :** ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ జీవితంలో పరిపూర్ణంగా తన విధులు నిర్వహిస్తూ సంస్థ పురోగతికి తోడ్పడాలని, అదే సమయంలో ఇతరులతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి సూచించారు. ఉద్యోగుల సమిష్టి కృషితోనే సంస్థలు, వ్యవస్థల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని ఆయనన్నారు. విశ్వవిద్యాలయంలో డ్రైవర్‌గా 34 ఏళ్ల పాటు విధులు నిర్వహించిన హబిబ్ ఖాన్ ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగింది. హబిబ్ ఖాన్‌ని రిజిస్ట్రార్ ఘనంగా సన్మానించారు. ఆయన భవిష్యత్ జీవితం ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, భోదనేతర సిబ్బంది, పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు.

### అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

#### -బిజెపి మహిళ నాయకురాలు ఉమ హాల్లాలే



**అత్తాపూర్ జూలై31, ప్రభాతవార్త :** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అత్తాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ హాల్లాలే పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వడంతో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా అత్తాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ హాల్లాలేని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మహిళ తరపున బిజెపి పోరాతుంటే అక్రమ అరెస్టు చేయడం సరికాదని ఎవ్వరూ ఎన్ని చేసిన ప్రజల తరపున బిజెపి ఎప్పుడు ప్రశ్నిస్తునే ఉంటుందని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించిన మేయర్లు



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న ఖాన్‌పూర్, గోరఖ్‌పూర్, ఆయోధ్య నగరాల మేయర్లు పరిమళ పాండే, మంగ్లేష్ కుమార్ శ్రీ వాత్సవ, గిరీష్ పాటి త్రిపాఠి

**చార్మినార్, జూలై 31 ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని బుధవారం ఖాన్‌పూర్ మేయర్ పరిమళ పాండే, గోరఖ్‌పూర్ మేయర్ మంగ్లేష్ కుమార్ శ్రీ వాత్సవ, అయోధ్య నగర మేయర్ గిరీష్ రాటి త్రిపాఠీలు సందర్శించారు. ముగ్గురు మేయర్లకు మందిరం ట్రస్టీ శశికళ అలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఖాన్‌పూర్, గోరఖ్‌పూర్, అయోధ్య నగరాల మేయర్లు పరిమళ పాండే, మంగ్లేష్ కుమార్ శ్రీ వాత్సవ, గిరీష్ పాటి త్రిపాఠీలు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. మందిరం ట్రస్టీ శశికళ ముగ్గురు మేయర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### సమాజంలోని ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలి

**మైలార్‌దేవ్‌పల్లి, జూలై 31 ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్ కురుమ అన్నారు. ఆషాడమాసం సందర్భంగా రాజ కంద్ స్వామి మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో మైసమ్మ దేవాలయంలో జరిగిన బోనాల జాతర ఉత్సవాలలో సాయికిరణ్ పాల్గొని అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాల జాతర ఉత్సవాలను జరుపుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులు దాస్, శివకుమార్, లడ్డూ, బాల ప్రసాద్, యోగి, ఉమేష్ కుమార్, గోవిందతో పాట పలువురు పాల్గొన్నారు.

### అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు

#### -ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షుడు అంజయ్య



భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్యను రాకేష్ తివారి అభినందిస్తున్న దృశ్యం

**చార్మినార్, జూలై 31 ప్రభాతవార్త :** భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్యఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాతబస్తీలోని ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులతో పాటు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులను శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్య మాట్లాడుతూ బోనాల జాతర ఉత్సవాలు ప్రశాంతమైన వాతారణంలో ఎంతో వైభవంగా జరిగాయని, ఇందుకు అన్ని విధాల సహకరించిన అందరికి ధన్య వాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. కాగా పాత బస్తీ మీరాలంమండికి చెందిన భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్యను సుల్తాన్‌షాహి శ్రీ జగదాంబ దేవాలయం కమిటి అధ్యక్షులు రాకేష్ తివారీ, ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు మధుసూదన్ యాదవ్, అనంతోజ్ హంసరాజ్‌తో పాటు పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, దేవాలయాల కమిటిల ప్రతినిధులు పాల్గొన్నారు.

### సినిమాల్లో అవకాశం కల్పిస్తానని సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై లైంగిక దాడి

#### -అసిస్టెంట్ డైరెక్టర్ అరెస్టు

**గచ్చిబౌలి, జులై 31 ప్రభాతవార్త :** సినిమాల్లో అవకాశం కల్పిస్తానని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని నమ్మించిన అసిస్టెంట్ డైరెక్టర్ మద్యం మత్తులో లైంగిక దాడికి పాల్పడిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్‌కు చెందిన దంతులూరి సిద్దార్థ వర్మ(30) నగరానికి వచ్చి కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నాడు. తెలుగు సినిమా పరిశ్రమలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సిద్దార్థ వర్మకు ఓ స్నేహితురాలి ద్వారా బాధిత యువతి పరిచయం అయ్యింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపుర్ జిల్లాకు చెందిన బాధిత యువతి నగరంలోని పుప్పాలగూడలో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుంది. కాగా సినిమాల్లో అవకాశం కల్పిస్తానని యువతిని నమ్మించిన సిద్దార్థ వర్మ తన ఇంటికి పిలిపించుకున్నాడని, మద్యం సేవించిన తరువాత మద్యం మత్తులో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధిత యువతి మంగళవారం గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేసింది. యువతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు బుధవారం నిందితుడు సిద్దార్థ వర్మను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## నిమ్స్‌లో సెక్యూరిటీ ఉద్యోగులు ఆందోళన..

### -రెండు నెలలుగా జీతాలు ఇవ్వడంలేదని ఆగ్రహం

### -కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు

### -యాజమాన్యం సహకరించడం లేదు

**పంజగుట్ట, జూలై 31 (ప్రభాతవార్త):** రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది బుధవారం నిమ్స్ ఆవరణలో ఆందోళనకు దిగారు, నిమ్స్‌లో 105 మంది సెక్యూరిటీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నారు. క్యాపిటల్ సెక్యూరిటీ ఎజన్సీ వీరిని నిమ్స్‌లో విధులకు నియమించింది. వీరికి నామ్స్ ప్రకారం 11500జీతం రావాల్సి ఉండగా, వీరికి ఇప్పటి వరకు 10500 మాత్రమే గత రెండు నెలల క్రితం వరకు ఏజన్సీ వారు చెల్లించారు. గత రెండు నెలల నుంచి ఆ జీతం కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిమ్స్ యాజమాన్యం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతోనే తాను జీతాలు లేట్ చేస్తున్నానని ఏజన్సీ వారు చెబుతుండగా, నిమ్స్ యాజమాన్యం మాత్రం ఏజన్సీ వారు నిర్లక్ష్యంగా వనయవహరిస్తూ బిల్లులు పాస్ చేసినా వీరికిజీతాలు చెల్లించడం లేదని చెబుతోంది. వీరి మధ్య ఉద్యోగులు నలిగిపోతున్నారు. కాగా ఏజన్సీ నిర్వాహకుడిపై పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ లక్ష్మీ భాస్కర్ తెలిపారు. నిమ్స్ పేమెంట్ చెల్లిస్తున్నా సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం పట్ల నిమ్స్ యాజమాన్యం సీరియస్‌గా తీసుకుంది.

## ఒంటరి మహిళలకు చేయూత మానవీయతకు చిహ్నం

### -రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



సంస్థ తరఫున ఆర్థిక సహాయం పొందిన చిన్నారులతో వకుళాభరణంకృష్ణమోహన్‌రావు, ఉమా, దైవజ్ఞశర్మ, కార్తీక్ తదితరులు

**రవీంద్రభారతి, జులై 31 ప్రభాతవార్త :** విధి వంచితనమో.... ఊహించని పరిమణామాల ఫలితమో సమాజంలో ఒంటరి మహిళలుగా జీవిస్తున్న వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా చేయూత ఇవ్వడానికి ముందుకురావడం గొప్ప మానవీయతకు చిహ్నమని, అలాంటి సంస్థలకు.... సమాజిక కార్యకర్తలకు పూర్తి సహకారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. బుధవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆర్ జె ఇన్స్‌పిరేషన్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ లోగోను ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించి ప్రసంగిస్తూ అన్నారు. సంస్థ అధినేత ఉమాకార్తీక్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా దైవజ్ఞశర్మ, గోపి, కార్తీక్, కృష్ణవేణి, అనిత తదితరులు పాల్గొని సంస్థ తరఫున ఒంటరి మహిళ కుటుంబాలకు చెందిన 10మంది విద్యార్థులకు పాఠశాల ఫీజుల నిమిత్తం ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున చెక్కులను డా. వకుళాభరణం చేతులమీదుగా అందజేశారు. అనంతరం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ ఒంటరి మహిళలను గుర్తించి వారి కుటుంబాల పిల్లల చదువు, ఆరోగ్యంల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం, మనోధైర్యాన్ని నింపడం సాధారణ విషయం కాదని, ఒక దైవకార్యంతో సమాజనమని సమాజంలో ఇలాంటి సంస్థలను ప్రభుత్వంతోపాటు, సంపన్నులు, దాతలు ముందుకురావాలని పిలుపునిస్తూ సంస్థను, అధ్యక్షురాలు ఉమాకార్తీన్‌ను అభినందించారు.

## రాష్ట్రంలో సమాజ్‌వాదీ పార్టీని బలోపేతం చేస్తాం



వెంకటేశ్వర్లును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి

**సైఫాబాద్, జులై 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తమ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. సింహాద్రి చెప్పారు. ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీతో కలిసి రాష్ట్రంలో కలిసి ముందుకు వెళతామన్నారు. దేశంలో అతి పెద్ద మూడవ జాతీయ రాజకీయ పార్టీ తమ పార్టీ ఎదగడం గొప్ప విషయమన్నారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమాజ్‌వాదీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల గణన ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ప్రజలు, నిరుద్యోగులు, రైతుల గురించి పట్టించుకోవడం లేదని, కేవలం కార్పోరేట్ సంస్థలను మాత్రమే ప్రోత్సహిస్తున్నదని ఆరోపించారు. బిజెపికి ప్రత్యామ్నాయం ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ ఎదిగిందని, గడిచిన లోక్‌సభ ఎన్నికల్లో రుజువైందని ఆయన స్పష్టం చేశారు. బిజెపి కేవలం సిద్ధాంతాలు, మత తత్వం గురించి మాత్రమే ఎన్నికల్లో ప్రచారం చేసిందని, రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలకు పాల్పడుతున్నదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు డా. నిమ్మతోట వెంకటేశ్వర్లుతోపాటు అనేక మంది సమాజ్‌వాది పార్టీలో చేరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కల బాబుగౌడ్, కోశాధికారి స్వరూపరాణి, కార్యదర్శి శ్రీహరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం : మేనేజర్ శ్రీలత



సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి రీజినల్ టిఎస్ఆర్‌టిసి మేనేజర్ జె.శ్రీలత

**గోషామహల్, జులై 31ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా రీజినల్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ ముందుకు సాగుతున్నట్లు రంగారెడ్డి రీజినల్ టిఎస్ఆర్‌టిసి మేనేజర్ జె.శ్రీలత తెలిపారు. మంగళవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లోని రంగారెడ్డి టిఎస్ఆర్‌టిసి మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళాలకుఉచితంగా బస్సు ఇప్పటి వరకు సుమారు రెండుకోట్ల మంది మహిళలు ప్రయాణించినట్లు చెప్పారు. సిబిఎస్‌లోని రెస్ట్‌రూమ్‌లో 34 ఎసిలు, జూబ్లీహిల్స్ బస్‌స్టేషన్‌లో 16 ఎసిలను డ్రైవర్లు, కండక్టర్ల కోసం ఏర్పాటు చేసిన వివరించారు. గత సంవత్సరంలో రంగారెడ్డి రీజినల్ సుమారు 280 కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్లు, అందులో38ఎసిబస్సులు, 16స్లీపర్, 22 హైబ్రిడ్, 29 నాన్‌ఎసిలు, రాజధాని 131 సూపర్‌లగ్జరీ బస్సులు, డీలక్స్ బస్సులు 17,51 ఎక్స్‌ప్రెస్ బస్సులు, 5 పల్లెవెలుగు బస్సులు ఉన్నాయన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్‌టిసి డిమాండ్ పెరిగిందన్నారు. 60 కొత్తబస్సులు, 40 కొత్తగా పల్లెవెలుగు బస్సుల కొనుగోలు ప్రతిపాధనలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో పావురాల బెడద నివారించడానికి పిజిన్‌స్పిక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ఎలక్ట్రిక్ బస్సుల దృష్య ఎలక్ట్రిక్ బస్సుల చార్జింగ్ కోసం హైదరాబాద్-2 డిపోలో 16చార్జింగ్ స్టేషన్లు, మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో10 చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి ప్రణాళికలను సిద్ధంచేసినట్లు చెప్పారు. అంతేకాకుండా కారుణ్యనియామక ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. కారుణ్య నియామకాలల్లో అత్యధికంగా ఆర్‌టిసి పోలీసు ఉద్యోగాలకు ఆస్తకి చూపుతున్నట్లు చెప్పారు. రంగారెడ్డి రీజినల్‌పరిధిలో ప్రయాణికులకు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. రీజినల్ పరిధిలోని వికారాబాద్, తాండూర్, చెవెళ్లపరుధుల్లో గ్రామీణ ప్రయాణికులు పల్లెవెలుగు బస్సులను అందుబాటులో తీసుకురావాలని వినతిపత్రాలు అందచేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో రంగారెడ్డి రీజినల్ అధికారి బి.రాజు పాల్గొన్నారు.

## మతోన్మాదులను సైద్ధాంతికంగా ఓడించాలి : ప్రొఫెసర్ నాగేశ్వర్



ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

**చిక్కడపల్లి, జులై 31 ప్రభాతవార్త:** మతోన్మాదులను ఓట్లపరంగా ఓడించడం తాత్కాలికమేనని, సైద్ధాంతికంగా ఓడించాలని మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన మతోన్మాదం-సెక్యులరిజం' అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ మతోన్మాద ప్రమాదంపై చేస్తున్న ప్రచారం తటస్తులు, మతోన్మాద అనుకూలురు వద్దకు వెళ్లేభాషను ఉపయోగించాలని సలహా ఇచ్చారు. ప్రజల సామాజిక, ఆర్థిక అంశాలు ముందుకొస్తే మత రాజకీయాలు వెనుకబాటుపడతాయన్నారు. మైనారిటీ మతోన్మాదం మెజార్టి మతోన్మాదం పెరగడానికి కారణమవుతున్నదని అన్నారు. అందుకే మైనారిటీ మతోన్మాదాన్ని కూడా ఏ మాత్రం ఉపేక్షించడం సరికాదని అభిప్రాయపడ్డారు. సెక్యులరిజాన్ని నిర్దిష్ట రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఇందుకోసం నూతన ప్రచారశైలి అవసరమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు డిజి.నరసింహారావు మాట్లాడుతూ సెక్యులరిజం పరిరక్షణ ఏ ఒక్కపార్టీ, కేవలం వామపక్ష పార్టీలతోనే సాధ్యం కాదని, ఇందుకోసం విశాలమైన మతోన్మాద వ్యతిరేక వేదిక అవసరమన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లాలోనూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని సెప్టెంబరు 17న చర్చనీయాంశంగా చేయబోతున్నట్లు వివరించారు. కార్యక్రమానికి ముందు పార్టీ నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ వక్తలను స్వాగతం పలుకగా సిపిఐ(ఎంఎల్), మాస్లైన్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎంసిపిఐ, ఎస్యుపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, ఆర్ఎస్‌పి పార్టీల నుంచి రాష్ట్ర నాయకులు ప్రసంగించారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల్లో మతసామరస్యాన్ని పెంచే, ద్వేషభావాన్ని తగ్గించే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సాధారణ ఎన్నికల్లో ఓట్లు, సీట్లపరంగా మతోన్మాద శక్తులు బలహీనవడ్డట్లు కనిపిస్తున్నా, దేశంలో దాని ప్రభావం ఇంకా ఉందన్నారు.

### ప్రతిభావంతులకు తెలంగాణ ఐకాన్ అవార్డులు

#### -రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ



తెలంగాణ ఐకాన్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మామిడిహరికృష్ణ, రమేష్‌కిషన్, వి.వి.రావు, గంగాధర్‌గౌడ్ తదితరులు

**రవీంద్రభారతి, జులై 31 ప్రభాతవార్త :** లక్ష్యసాధనే ధ్యేయంగా తమ ప్రతిభను ప్రదర్శించి వివిధరంగాల్లోని నిష్ణాతులను గుర్తించి తెలంగాణ ఐకాన్ అవార్డులతో ప్రోత్సహించడం హర్షదాయకమని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. బుధవారం రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లో తన కార్యాలయంలో తెలంగాణ వాయిస్ స్టూడియో ఆధ్వర్యంలో బిగ్‌రీల్స్ ఈ-సినిమా వారపత్రిక 25వ సంచిక విడుదల సందర్భంగా తెలంగాణ ఐకాన్ అవార్డ్స్ 2024 పోస్టర్ హరికృష్ణ ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రతిభ ఉన్నవాళ్లను, సినిమా, థియేటర్ రంగాలను నమ్ముకొని వినూత్న కార్యక్రమాలు చేసేవాళ్లను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఆయా రంగాల ద్వారా సమాజానికి సేవచేయాలని ఆశిస్తూ వివిధరంగాల్లో నిష్ణాతులైన వారిని సన్మానించడం హర్షదాయకమన్నారు. ఆగస్టు 17శనివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఈ అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంస్థకు చెందిన రమేష్‌కిషన్ గౌడ్‌తోపాటు హైకోర్టు అడ్వకేట్లు వి.వి.రావు, గంగాధర్‌గౌడ్ తదితరులు తెలిపారు.

### పదవివిరమణ వయసుకు మాత్రమే

#### -పాధర్ అంబ్రుస్ బెక్



సెయింట్ ఏన్స్ ఉన్నతపాఠశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించిన రాజు, మేరీలను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

**శేరిలింగంపల్లి, జూలై 31 ప్రభాతవార్త** పదవివిరమణ వయస్సుకే కాని సేవచేసే మనసుకు కాదని సెయింట్ ఏన్స్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ అంబ్రుస్ బెక్ అన్నారు. బిహెచ్ఈఎల్‌లోని సెయింట్ ఏన్స్ ఉన్నత పాఠశాలలో నాలుగు దశాబ్ధాలుగా అటెండర్, వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించిన రాజు, మేరీల పదవివిరమణ వేడుకను విద్యార్థులు, ఉపాధ్యాయసిబ్బంది నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సెయింట్ ఏన్స్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ అంబ్రుస్ బెక్ మాట్లాడుతూ. నాలుగు దశాబ్ధాలుగా ఎందరో విద్యార్థినీ, విద్యార్థుల మనస్సుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుని ఉత్తమమైన సేవలను అందించిన రాజు, మేరీలు అభినందనీయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు లూసి, వీణ, రష్మీ, సలోమీ, రోజీ, శశికళ, పాఠశాల సిబ్బంది లక్ష్మీ కాంత్, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సూపరింటెండెంట్‌కు వీడ్కోలు

**తలకొండపల్లి, జూలై31, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వి శ్యాంసుందర్‌కు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవకి గార్డెన్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి పలువురు ముఖ్య అతిథిగా హాజరై శ్యాంసుందర్ దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్యాంసుందర్ నిర్వహించిన విధులను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీకాంత్ తహసీల్దార్ రంగారెడ్డి ఎంపివో రఘు సీనియర్ అసిస్టెంట్ సంజీవరెడ్డి మాజీ ఎంపిపి తిరుమణి నిరమల శ్రీశైలం గౌడ్ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఎంఎవో రాజు జూనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ ఏపివో కృష్ణ నాయకులు దశరథ్ నాయక్ మోహన్‌రెడ్డి స్వప్న భాస్కర్ రెడ్డి రాములు వెంకటయ్యతోపాటు ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమం



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్, జులై31, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం టేకుల గడ్డతండా ప్రభుత్వ పాఠశాల అవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం పేరుతో పారిశుద్ధ్యం కార్యక్రమంను ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్, పాలనధికారి శ్రీనివాస్ మొక్కలను నాటారు. పాఠశాల విద్యార్థులతో కలిసి పూలు, పండ్ల మొక్కలను నాటడం జరిగిందన్నారు. నేటి మొక్కలే రేపటి మహవృక్షలుగా ఎదిగి మానవళికి ఎంతగానో ఉపయోగపడతాయని, మొక్కలు నాటడం వలన పచ్చదనం, వర్షాలు సంవృద్ధిగా కురవడంతోపాటు నీడను ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమం లోశేఖర్, సేవ్యనాయక్, బుజ్జిబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల సామర్థ్యాల పరిశీలనపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్, జులై31, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎఎంఓ రామ్‌గుప్తా, ఎస్ఆర్‌పి నాగరాజ్ అధ్వర్యంలో ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సిఆర్‌పి సోమ్లనాయక్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఎఎస్(నేషనల్ అచ్చివ్మెంట్ సర్వే) పరీక్షపైన అవసరమైన సూచనలను ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగింది. బడిలో చదువుతున్న విద్యా ర్థులలో ఉన్న సామర్థ్యలను వెలికితీయడం, పిల్లల యొక్క స్థాయి తెలుసుకోవడం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలు 3,5,8వ తరగతి చదివుతున్న విద్యార్థులను నవంబర్, డిసెంబర్ నెలలో ఈ పరీక్షలు రాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల సేవలు ప్రభుత్వం గుర్తించాలి



విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం స్వరూపరాణి

**షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** షాబాద్ మండలం చందన్‌వెల్లి పీహెచ్‌సీసబ్ సెంటర్ తాళ్లపల్లిలో నూతనంగా విధులు నిర్వహి స్తున్నటువంటి ఏఎన్ఎం స్వరూపరాణి విధులు నిర్వహించడం జరిగింది. సబ్ సెంటర్ తాళ్లపల్లిలో ఉన్నటువంటి పోతుగల్, సీతారాంపూర్, తిమ్మారెడ్డిగూడ, నాగర్‌గూడ గ్రామాల్లో ఆమె సేవలు నిర్వహిస్తూ బాధితులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భాగ్యలత, ఆశావర్కర్లు మారుగళ్ల లలిత, నేరటి సబిత, నాగని స్వప్న, పి.రజిత, పి.స్వప్న, అనురాధ పాల్గొని వివిధ వ్యాక్సి వేషన్‌లో ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విధులు నిర్వహిస్తున్న వీరి సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు.

## అనారోగ్యంతో బేగరి శేఖర్ తండ్రి మృతి



మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** షాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేగడి దోస్వాడ గ్రామానికి చెందిన బేగరి శేఖర్ తండ్రి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పరామర్శించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**కొడంగల్, జూలై 31ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అనార్యోగంతో మృతిచెందంతో అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్దిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే..కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు గాంధీనగర్ కాలనీకి చెందిన డిమ్మే వెంకటేష్ బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణంరాజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్దిక సహాయం అందించారు. అలాగే విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్ బాధిత కుటుంబానికి అందించిన ఆర్దిక సహాయాన్ని కాంగ్రేస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, కాంగ్రేస్ నాయకులు సాయిలు, ప్రవీణ్, నితిన్‌లు అందించారు.



మదర్ డైరీ మేనేజర్ వీడ్కోలు సమావేశంలో పాలకవర్గం రైతులు

## మాల్ మదర్ డైరీ మేనేజర్ కర్ణాకర్ సేవలు భేష్

**యాచారం జూలై31, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలో ఉన్న పాలసీతలీకరణ (మదర్ డైరీ) కేంద్రంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న మేనేజర్ కరుణాకర్‌కు వీడ్కోలు కార్యక్రమాన్ని సొసైటి అధ్యక్షుడు గ్రూప్ లీడర్ల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మదర్ డైరీ ఎండి కృష్ణ ,అకౌంట్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, నూతన మేనేజర్ వెంకటయ్య ,మహిపాల్ రెడ్డి కరుణాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంకితభావంతో పనిచేసిన కరుణాకర్ అభివృద్ధిలో భాగస్వాములై అందరికీ అందుబాటులో ఉంటూ సమన్వయంతో పని చేశారని కొనియాడారు. అనంతరం కురుమిద్ద సొసైటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ....గత 12 సంవత్సరాల నుండి కరుణాకర్ ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సంబంధించిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించారని తెలిపారు. అలాగే పాల బిల్లులను సకాలంలో రైతులకు చెల్లించేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు.

## గంట ఫుడ్ కిషన్ రావు ట్రస్ట్ ఉచిత వైద్య సేవలు



**యాచారం జూలై31, ప్రభాతవార్త :** ఆధునిక యుగంలో మానవ సంబంధాలు వాణిజ్యపరంగా మారుతున్న తరుణంలో గంటా ఫుడ్ అధినేత స్వర్గీయులు కిషన్ రావు జ్ఞాపకార్థంగా మండల పరిధిలోని నందివన పర్తి గ్రామంలో కిషన్ రావు చారిట బుల్ ట్రస్ట్ ఉచిత వైద్య సేవలు కార్పొరేట్ లెవెల్‌లో అందిస్తు న్నారు. గంట ఫుడ్ వారు నందివనపర్తి గ్రామంలో 100 ఎకరాల భూమిని కొనుగోలు చేసి అక్కడ ఒక ఫుడ్ కర్మాగారం ఏర్పాటు చేసి వందలామంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ కల్ప వృక్షంలా మారింది. డైరెక్టర్ డాక్టర్ రాజేశ్వరయ్య, మేనేజర్ వెంక్రటావు ఆధ్వర్యంలో గంట ఫుడ్‌లో పనిచేస్తున్న వారికి ఉదయం, మధ్యాహ్నం నాణ్యమైన భోజన సదుపాయం కల్పిస్తూ కంపెనీలో పనిచే స్తున్న వారందరికి ఆరోగ్యపరమైన సేవలందించేందుకు మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేశారు. నేడు మండల ప్రజలందరి కోసం సేవా దృక్పథంతో కార్పొరేట్ స్థాయిలో అధునూతనమైన భవనం నిర్మించి 20 పడకల గదులు ఏర్పాటు చేసి ఎంతో అనుభవం ఉన్న డాక్టర్లు విశ్వేశ్వర్ అలోపతి, సింహానరది ఆయుర్వేదిక్‌లాతో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చుట్టు అడవి ప్రాంతం ప్రశాంతమైన వాతావరణం చూడగానే అద్భుతంగా కనిపించే గుట్టపైన ఉన్న చారిటబుల్ ట్రస్ట్ ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అక్కడికి వెళ్తే ఆసుపత్రిలా కాకుండా ఆలయానికి వెళ్లినట్లు ఒకే చోట వైద్య సేవలు అందించడం అద్భుతం అంటునన్నారు. ఎంతో మంది శ్రీమంతులు వాణిజ్యపరంగా ఆలోచిస్తారు. తప్ప సమాజ సేవ గురించి ఎవరు ఆలోచించరు కిషన్ రావు కుమారులు ఆయన జ్ఞాపకార్థంగా మారు మూల ప్రాంతంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్మించి వైద్య సేవలు అందించాలని కృషి చేయడం ఎంతో గొప్ప విషయం అంటున్నారు. నాణ్యమైన ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు అదృ ష్టమని మరిన్ని మెరుగైన సేవలందించాలని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు.

## 111 జీఓలో అనుమతులు ఏలా ఇచ్చారు?

### పంచాయతీ కార్యదర్శి నిర్వాకంతో తప్పుడు అనుమతులు
### ఎన్కేపల్లి గ్రామానికి చెందిన పుల్లారెడ్డి ఆరోపణ

**చేవెళ్ళ, జూలై 31, ప్రభాతవార్త** 111 జీఓ పరిధిలో ఏలాంటి అనుమతులు ఇవ్వకుడదని ప్రభుత్వ నిబంధనలున్నప్పటికి ఎన్కేపల్లి గ్రామ కార్యదర్శి ఏలా అనుమతులు ఇస్తున్నారని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన పుల్లారెడ్డి ఓ ప్రకటనలో ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి నిర్వాకంతో తప్పుడు అనుమతులు సృష్టించి భూమిని కాజేయాలని చూస్తున్నారన్నారు. మొయినాబాద్ మండలం ఏన్కేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 196 ఎఎ 1లో విస్తీర్ణం 0.35 గంటల భూమి తమకు గలదని, పట్టాదారు పాసుపుస్తకాలు, ధరణీలో తమ పేరు నమోదులో ఉందని, ఇట్టి భూమికి సంబందించిన కెసు కోర్టులో ఓఎస్ నంబర్ 132 2023 మరియు హై కోర్టులో డబ్ల్యుపి నంబర్ 26774తో పెండింగ్‌లో ఉందన్నారు. తమకు చేందిన భూమిలో ఇతతరులకు ఏలా అనుమతులు ఇస్తారని నిలదీశారు. గ్రామ కార్యదర్శి హై కోర్టుకు తప్పుడు నివేదికలను సమర్పిస్తున్నారని, ఇష్టాను సారంగా గ్రామ కార్యదర్శి అనుమతులను ఇస్తూ పట్టాదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇట్టి భూమికి సం బంధించిన కెసులు కోర్టులో పరిధిలో ఉన్నాయని కోర్టు ఉత్తర్వులు ఏలా వస్తే అలా నడుచుకుంటామన్నారు. నేను ఎవరి భూమిని కాజేయలేదన్నారు. ఎన్కే పల్లి గ్రామ శివారులో వెలసిన అక్రమ నిర్మాణాలపై పూర్తి స్తాయిలో విచారణ చేపించాలని, ఇందుకు భాద్యులపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే యాదయ్య

**షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని, మానవాళి మనుగడకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఆపర్ణ, ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి, ఎస్సై నవీన్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వీరాసింగ్, మాజీ సర్పంచులు జనార్ధన్‌రెడ్డి, ఖాజామియాపటేల్, రవీందర్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి, మల్లేష్, నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్‌రెడ్డి, రాఘవేందర్, సంజీవరెడ్డి, కిషోర్, మాణిక్యం తదితరులు ఉన్నారు.

## ఆలయ కమిటీ ఛైర్మన్‌గా చేవెళ్ల కృష్ణయ్య

**కొందుర్గు, జూలై 31, (ప్రభాతవార్త) :** స్థానిక శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి ఆలయ కమిటీ నూతన ఛైర్మన్‌గా కొందుర్గుకు చెందిన చేవేళ్ల కృష్ణయ్య ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వాఇ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహాణాధికారి శ్రీనివాస్‌శర్మ నూతన పాలక వర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. నూతన ధర్మకర్తల మండలి ఛైర్మన్ చేవేళ్ల కృష్ణ దర్మకర్తలుగా శీలం వేణుగోపాల్, బోజిరగారి అనిత అశోక్, తూప్పుగూడెం మాధవరెడ్డి, బోయ చిన్న నర్సింములు జెగ్గమొల్ల బాల్‌రాజ్, చిప్ప అమర్‌లింగంతో పాటు ఎక్స్ ఆఫిసియో మెంబర్‌గా ఆలయ పూజారి జంగం రాజేష్‌ల చేత ఈవో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులు మాట్లాడుతూ... దేవుడికి సేవలందించటాఇకి ప్రభుత్వం ఆవకాశం కల్పించిందని, ఆలయాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ధర్మకర్తల కమిటీ

తమకు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎంపిక కావటానికి అన్ని విధాలుగా సహాయ సహాకారాలు అందించిన ఎమ్మెల్యే శంకరయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ పంగ హరిబాబు

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**కీసర, జులై31, ప్రభాతవార్త:** వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాగారం మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు అన్నారు. బుదవారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులోని సాయిదుర్గ నగర్ కాలనీ, కమలాబాయినగర్ కాలనీ, ఓల్డ్ విలేజ్‌లో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వన మహోత్సవంలో భాగంగా పార్కు స్థలాల్లో, రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కొండల్‌రావు, ప్రకాష్, రవి, నాగరాజు, ఆనంద్, బిల్ కలెక్టర్ మహేష్ ఠాకూర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట



అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జులై31, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుదవారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులోని చండీశ్వరి కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు 12 లక్షల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఛైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీని నంబర్‌వన్ స్థానంలో ఉంచుతానన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, నాయకులు మోకు జగన్‌మోహన్‌రెడ్డి, కొమిరెల్లి సుధాకర్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బోగారం గ్రామంలో మినీ సిటీని ఏర్పాటు చేయాలి

**కీసర, జులై31, ప్రభాతవార్త:** బోగారం గ్రామంలో మిని సిటీని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా బుదవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ పైలెట్ ప్రాజెక్ట్ కింద 11 మినీ సిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో గతంలో పాలించిన కాంగ్రెస్, టిడిపి. టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధికి ప్రాజెక్టులు తీసుకురాలేదన్నారు. తెలంగాణాలోనే సుప్రసిద్ద శైవక్షేత్రమైన కీసరగుట్ట ఇక్కడ ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, బస్ డిపో కూడా ఇక్కడ లేవన్నారు. నగరానికి దగ్గరలో ఉన్నా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కావున పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మినీ సిటీని బోగారం గ్రామంలోని సర్వే నంబరు 283లో సుమారుగా 68 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఇక్కడ మినీ సిటీని ఏర్పాటు చేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు జరిగే సిఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి : చిచ్చన్నగారి



విలేకరులతో మాట్లాడుతున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తీగల క్రిష్ణారెడ్డి

**కందుకూరు, జులై 31, ప్రభాతవార్త:** ఈ ప్రాంతాన్ని మరో మహనగరంగా మార్చడం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుములరేవంత్‌రెడ్డి ఆశయమని దానికి గురువారం బీజం పడనున్నదని ఈ మహత్కార్యానికి ప్రజలంతా తరలి రావాలని మాజీ శాసన సభ్యులు మహేశ్వరం కాంగ్రేస్‌పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట గ్రామపరిధిలోని నెట్‌జిరో సిటి ప్రాంతంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ, మాడ్రన్‌స్కూల్, అడ్వాంస్‌డ్ టెక్నాలాజికల్ సెంటర్, ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్, మరియు కమ్యూనిటీ సెంటర్‌లకు శంకుస్తాపనలు జరుగనున్నాయి. ఈ సందర్బంగా భారీ భహిరంగ సభ జరుగనున్నట్లు తెలిపారు. అగస్టు 1 వతేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు జరిగే సిఎం ఈ ఆకార్యక్రమాల ఏర్పాట్లను స్తానిక మాజీ ప్రజా ప్రతినిదులు మాజీ ఎంఎల్ఎ తీగల క్రిష్ణారెడ్డి, మాజీ జెడ్పి చేర్పర్సన్ డా అనితాహరినాదర్‌రెడ్డి లతో కలిసిబుదవారం పరిశీలించారు. మాజీ జెడ్పి టిసిలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మాజీ ప్రజాప్రతినిదులు కెపాండురంగారెడ్డి, మల్లేష్‌యాదవ్, నాయకులు అందుగుల సత్యనారాయణ, జ్నానేశ్వర్, వెంకట్‌రాంరెడ్డి, చిరసాయిలు, మందసాయిలు, మదన్‌పాల్‌రెడ్డి, జగదీష్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీదర్, అప్జల్‌బేగ్, యాదయ్య, వెంకటేష్, ప్రభాకర్‌రెడ్డి, వీరారెడ్డితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌డెవలప్‌మెంట్ చేర్మెన్ చల్లా నర్సింహ్మారెడ్డి ముదిరాజ్‌సంఘం కార్పోరేషన్ చేర్మెన్ జ్నానేశ్వర్, తదిత రులు సభాప్రాంగనాన్ని పరిశీలించారు.

## రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోండి

### ఫరూఖ్‌నగర్ వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్

**షాద్‌నగర్, జూలై 31, (ప్రభాతవార్త) :** 2024-25 సంవత్సరానికి గాను రైతు భీమా పథకాన్ని ధరఖాస్తు చేసుకొని రైతులు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 1965-2006 మధ్యలో పుట్టిన రైతులు రైతు భీమాకు అర్హులని, పట్టాదారు, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌ఖార్డు తీసుకొని వ్యవసాయా శాఖ కార్యాలయానికి వచ్చి ఏఈఓకు అందజేసి దువపత్రాలపై సంతకాలు చేసి అప్లై చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. రైతు భీమా ధరఖాస్తు గడువు ఆగస్టు 5వ తేదిన ముగియనున్నదని, ధరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## స్పాట్ అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

**కొడంగల్, జూలై 31ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ గురుకులంలో గిరిజన విద్యార్దులు స్పాట్ అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు 5వ తరగతిలో-1,6వ తరగతిలో-1,8వ తరగతిలో-10,9వ తరగతిలో-5 సీట్లు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ-19, బైపీసీ-15 సీట్లు ఖాళీలుగా ఉన్నట్లు వివరించారు. ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్దులు ఆగష్టు 1న ఉదయం 10 గంటల నుంచి ఒరిజినల్ దృవపత్రాలతో పాటు రెండు సెట్ల జీరాక్స్ పత్రాలతో పాఠశాలలో హజరుకావాలని సూచించారు.

## ఐక్యరాజ్యసమి యూత్ కాన్ఫరెన్స్‌కు మెరల్ మెరబ్ ఎన్నిక

### సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు



కత్యపాగా మెరల్ మెరబ్‌ను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి

**మొయినాబాద్, జూలై 31; ప్రభాతవార్త;** ఐక్యరాజ్యసమితి యూత్ కన్పరెన్స్‌కు కత్యపాగా మెరల్ మెరబ్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నిరుపేద బిడ్డ తెలం గాణ రాష్ట్ర సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని కత్యపాగా మెరల్ మెరబ్ సిఎం ఆయన నివాసంలో అభినందించి ఆల్‌ది బెస్ట్ తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ నెల 2,3,4,5 తేదీల్లో మలేషియా కౌలాంపూర్ నందు నిర్వహి స్తున్న ప్రపంచ యూత్ కాన్ఫరెన్స్‌కు భారతేదశం నుంచి 10 మందికి అవకాశం ఉండగా అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి మట్టిలో మాణిక్యంలా మెరిసినటువంటి, గురుకులాల్లో చదివినటువంటి విద్యార్థిని కత్యపాగా మెరల్ మెరబ్ తెలంగాణ నుంచి ఎన్నిక కావడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని సిఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి పాస్టర్ కృపవరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 మంది ఎన్నిక కావడం పట్ల సంతోషంగా ఉందని ఆ ఏసుక్రీస్తు దేవుని కృప ద్వారా ఇంత గొప్ప అవకాశం నా బిడ్డకు దక్కిందని సిఎం రేవంత్‌రెడ్డి నా బిడ్డను అభినందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఎస్టీ, ఎస్టీ, బిసి, సంఘాలతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయులు, క్రైస్తవ సంఘాల నాయకులు ప్రశంసలజల్లు కురిపించారు.

## అసాధ్యమన్నది సుసాధ్యం చేశాం

### రైతుల ప్రయోజనాలే ముఖ్యమన్న ఎమ్మెల్యే
### సిఎం రేవంత్‌కు కాంగ్రెస్ శ్రేణుల కృతజ్ఞతలు



ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నేతలు

**నందిగామ, జూలై 31; ప్రభాతవార్త;** అనుకున్న సమయం కంటే ముందుగానే రైతులకు రుణమాఫీ చేయడంలో రైతుల ముఖాల్లో ఆనందం చూస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ పారిశ్రామిక ప్రాంతంలో ఆయన మాట్లాడారు. మాట తప్పని మడమ తిప్పని మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధి బాటలో అడుగులు వేస్తున్నారని అన్నారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అనుకున్న సమయం కంటే ముందుగానే రైతు రుణమాఫీ చేసిన రేవంతన్న సర్కార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ దేవల్లె కుమార్‌గౌడ్ మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ నాయకులు తుమ్మల నరసింహులు యాదవ్ పిట్టల రాములు బి జంగయ్య రంగాపూర్ ఆకుట జా క్షనేశ్వర్ పాతులావత్ శ్రీను నాయక్ రూప్ సింగ్ రవీందర్ నాయక్ పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## బెల్లం పట్టిక అమ్మితే కేసులు



వర్తకులతో సమావేశమైన ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్

**ఆమనగల్లు, జూలై31, ప్రభాతవార్త:** నాటుసారా తయారీని పూర్తిగా అరికట్టడానికి పగడ్బంధీ చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్‌చౌహాన్ అన్నారు. నాటుసారాను ప్రోత్సహించినా, తయారీకి పూనుకున్నా అట్టివారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం స్థానిక వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నాటుసారా అరికట్టడంలో వ్యాపారస్థుల భాగస్వామ్యం కావాలని కోరారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటుసారా తయారీకి వినియోగించే ముడిపదార్థాలు బెల్లం, పట్టిక, ఇప్పపువ్వు వంటి వాటిని విక్రయించరాదని సూచించారు. ఎక్సైజ్‌శాఖ ఆదేశాలను దిక్కరించి నాటుసారాకు వినియోగించే పదార్థాలను అమ్మిన, ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసినా వారిని ఊపేక్షించేది లేదని అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈమేరకు వర్తకులను స్థానిక తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్‌చౌహాన్ తెలిపారు. సమావేశంలో వర్తక సంఘం కిరాణ విభాగం సంఘం అధ్యక్షుడు, ప్రతినిధులు కండె పాండురంగయ్య, వీరబొమ్మ రామ్‌మోహన్, కర్నాటి సురేష్, విడియాల లక్ష్మయ్య, అర్థం కిషోర్, సామల రవి, ఆనంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబీమాకు 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి



**తలకొండపల్లి, జూలై31, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని రైతులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతు వ్యవసాయ విస్తరణ అధికారులు తెలిపారు. 2024-25 సంవత్సరానికి రైతు బీమా దరఖాస్తు పత్రాలు ఆగస్టు 5వ తారీఖు వరకు చివరి తేదీ ఉన్నందువల్ల కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆగస్టు 4వ తేదీ వరకు అందజేయాలని రైతులను కోరుచున్నాను.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, జూలై31, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన కల్వకొల్లు బబ్లూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి 3000ల ఆర్థిక సాయం అందజేశారు. లీ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ మాజీ వార్డు సభ్యులు యాదయ్య నాయకులు సుధాకర్ ఆంజనేయులు కృష్ణయ్య జంగయ్య పాల్గొన్నారు.

### దిలార్డ్ ఆఫ్ దిరింగ్స్ ది రింగ్స్ ఆఫ్ పవర్ రెండో సీజన్ ట్రైలర్ విడుదల

ఐతిహాసిక సీరీస్ దిలార్డ్ ఆఫ్‌ది రింగ్స్ దిరింగ్స్ ఆఫ్ పవర్ ఎంతగానో ఎదురు చూడబడుతున్న రెండవ సీజన్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియా ప్రదర్శించిన వేళ శాన్‌డియాగోమిడిల్-ఎర్త్‌గా మారింది. షోనిర్వాహకులు జేడి పేనే పాట్రిక్ మాక్‌మే ఐకానిక్ హాల్ హెచ్ వేదికపై ఎమ్మి-నామినేటెడ్ నటి యెట్టె నికోలె బ్రౌన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఫౌర హక్కుల దినోత్సవలో పాల్గొన్న శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి,ఎంపిడిఓ మమతబాయి, ఎఎస్‌ఐ, ఆర్ఐ

# మండలాల్లో ఫౌర హక్కుల దినోత్సవ సమావేశాలు

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు**

**శామీర్‌పేట, జూలై 31, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలో, మూడుచింతలపల్లి మండలంలో ఫౌరహక్కుల దినోత్సవాలను పురస్కరించుకుని ప్రజలకు అవగాహణ కల్పించటానికి సమావేశాలను సంబంధిత అధికారులు నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో, మూడుచింతపల్లి మండలంలో వేరువేరుగా ఫౌరహక్కుల దినోత్స వాలను పురస్కరించుకుని అవగాహన సమావేశాలను సంబంధిత అధికారులు నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగ సమావేశాల వేధికల వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అధికారులు నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల చట్టాలు, హక్కుల పట్ల ప్రజలు అవగాహన పొందాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరు సమానంగ పొందాల్సిన అవసరం ఉందన్నారు. సామాజికంగ కల్గి ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగం పట్ల అవగాహన ప్రతి ఒక్కరు పొందాలని చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో అసమానతలు, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని అధికారులు ప్రజలకు సూచించారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నా ఇతర లొసుగులు ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు. మజీద్‌పూర్‌లో జరిగిన సమావేశంలో శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ మమతాబాయి, పోలీస్ ఎఎస్‌ఐ, ఆర్ఐ కుమార్, కార్యదర్శి వేణుగోపాల్, గ్రామ నాయకులు తుంకి మల్లేశ్, తుంకి బిక్షపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలో జరిగిన సమావేశంలో తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి, ఎంపిడిఓ వత్సలదేవి, మాజీ ప్రజాప్రతినిధులు జామ్ రవి, నాగరాజు, నర్సింహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట, బాబగూడ, బొమ్మరాసిపేట్‌లను గ్రామపంచాయతీలుగానే ఉంచాలి

**కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీల ఆందోళన**



శామీర్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తూంకుంట మున్సిపాల్టీలో విలీనం వద్దని ఆందోళన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**శామీర్‌పేట, జూలై 31, ప్రభాతవార్త**

శామీర్‌పేట, బాబగూడ, బొమ్మరాసిపేట్ గ్రామాలను యధావిధిగా గ్రామపంచాయతీలుగానే ఉంచాలని, లేదా శామీర్‌పేట మండల కేంద్రాన్ని మున్సిపాల్టీ చేయాలని కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం శామీర్‌పేటలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు వేరువేరుగా సమావేశాలు నిర్వహించుకుని శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, బాబగూడ,బొమ్మరాసిపేట్ గ్రామాలను తూంకుంట మున్సిపాల్టీలో విలీనం చేయవద్దంటూ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తూంకుంట మున్సిపాల్టీలో శామీర్‌పేట గ్రామపంచాయతీని, బాబగూడ, బొమ్మరాసిపేట్ గ్రామపంచాయతీలను కూడ విలీనం చేయవద్దని, చేస్తే శామీర్‌పేటను మున్సిపాల్టీగా చేయాలని ఆయా పార్టీల నాయకులు స్పష్టం చేశారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంగా కొనసాగి చరిత్ర ఉందని దీన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తే సహించేది లేదని ఆయా పార్టీల నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు.అయితే ఆయా గ్రామాల గ్రామపంచాయతీల కార్యదర్శిల నుంచి తూంకుంట మున్సిపాల్టీలో విలీనానికి తీర్మాణాలు సంబంధిత అధికారులు తీసుకున్నారని జోరుగా ప్రచారం జరుగుతుందని అన్నారు.దీంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంత సమాయత్తం అయి వెంటనే ఆయా రాజకీయ పార్టీలు పార్టీలకు అతీతంగ ఆందోళనలు చేపట్టనున్నట్లు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామాలను యధావిధిగా గ్రామపంచాయతీలుగ ఉంచాలని, లేదా శామీర్‌పేటను మున్సిపాల్టీ చేయాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పొన్నాల్ గ్రామాన్ని వదిలి వేయటంతో ఆ గ్రామ ప్రజల్లోనూ తమ గ్రామాన్ని దేనిలో కలుపుతారని. మూడుచింతలపల్లి మండలంలో విలీనం చేయవద్దని శామీర్‌పేట మండలంలోనే ఉంచాలని గ్రామ నాయకులు కోరుతున్నారు. అదే విధంగ శామీర్‌పేట మండలంలోని మిగతా గ్రామాలను లాల్‌గడిమలక్‌పేట్ లేదా తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పేరుతో పరిసర గ్రామాలను మరో మున్సిపాల్టీ ఏర్పాటు చేయవచ్చని జోరుగా ప్రచారం జరుగుతుంది. మరీ మూడుచింతపల్లి మండలంలోని కొల్తూర్, జగ్గంగూడ గ్రామాలను ఈ కొత్త మున్సిపాల్టీలో కలపవచ్చని కూడ ప్రచారం జరుగుతుంది. ఇంతకీ మూడుచింతలపల్లి మండలం ఉంటుందా దేనిలోనైనా విలీనం చేస్తారా అనేది ప్రజల్లో ఆందోళన కొనసాగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి యధావిధిగా ఆయా గ్రామాలను గ్రామపంచాయతీలుగానే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు, రాజకీయనాయకులు కోరుతున్నారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్న సమయంలో ప్రభుత్వం మున్సిపాల్టీల్లో విలీనం లేదా, కొత్త మున్సిపాల్టీల ఏర్పాటు, గ్రామాల విలీనం కోసం ప్రతిపాదనలు తెప్పించుకుంటున్నట్లు జరుగుతున్న ప్రచారంతో గ్రామాల ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. మరీ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని గ్రామాలపై ప్రతిపాదనలు కోరినట్లు సమాచారం. ఈ విషయం మాత్రం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలో చర్చనీయాంశంగ మారుతుంది.

## ముదిరాజ్ కార్పొరేషన్ చేయడం సంతోషకరం

**దోమ.జులై 31 ప్రభాతవార్త.** ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటి కార్పొరేషన్ లిమిటెడ్ చేయడం సంతోషకరమని దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రదాన కార్యదర్శి చందు ముదిరాజ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ముదిరాజులను గుర్తించి నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి అధికారంలోకి రాగనే రాష్ట్రంలో 65 లక్షల పైన ఉన్న ముదిరాజులకు ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసిబుర్రజానేశ్వర్ ముదిరాజ్ గారిని ఛైర్మన్ గా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. కార్పొ రేషన్ ద్వారా ముదిరాజులు విద్య. వైద్యం.ఆర్థికంగా ఎదగాలని కోరారు.ముదిరాజు పరిగి నియెజకవర్గం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి ప్రత్యేక దన్యవాదములు తెలుపుతున్నట్లుపేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిష్ణుదేవ్‌వర్మకు రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి కలిసి శుభాకంక్షలు తెలుపుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, ప్రభాతవార్త

## రూ.22 లక్షలతో యంత్రాల కొనుగోలుకు తీర్మాణం

**-కౌన్సిల్‌లో పాలకవర్గం ఏకగ్రీవ ఆమోదం**



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పవనియాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్‌లో సిబ్బందికి అవసరమైన పరికరాలు, యంత్రాలను అందిస్తామని చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘంలోని సమావేశపుహాలులో చైర్‌పర్సన్ పావనియాదవ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాలకవర్గం పలు సమస్యలపై చర్చించి అవసరమైన తీర్మాణాలను ఆమోదిస్తూ నిధులు మంజూరు చేసింది. రూ.22 లక్షలతో సిబ్బందికి అవసరమైన వివిధ యంత్రాలను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇంటిపన్ను వసూలు కోసం 7 హ్యాన్డ్ హెల్డ్ మిషన్ కొనుగోలుకు రూ.7 లక్షలు, శానిటేషన్ వాహనాలకు జీపీఎస్ ట్రాక్ బిగించుటకు రూ.3 లక్షలు, 4 బయో మెట్రిక్ మిషిన్‌లకు రూ.2లక్షలు, శానిటేషన్ విభాగానికి రూ.8 లక్షలు, ఇంజనీరింగ్ విభాగానికి సేఫ్టీ మెషర్మెన్ట్స్‌కు రూ.2 లక్షల చొప్పున నిధులు కేటాయించాలని తీర్మాణం చేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ మేకల పద్మారావు తన వార్డు పట్ల వివక్ష చూపుతున్నారని నిధుల కేటాయింపు, తీర్మాణాల విషయంలో చైర్‌పర్సన్, కమీషనర్లు ఏకపక్షంగా వ్యవహస్తున్నారని ఎజెండా ప్రతులను టేబుల్‌పై విసిరేసి నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఈసమావేశంలో కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్ముర్రి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగార్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు పల్లె అరుణ, ఏఈ రాజశేఖర్, మేనేజర్ మల్లారెడ్డి, విద్యుత్ ఏఈ సతీష్‌కుమార్, సిబబ ంది పాల్గొన్నారు.

## 4 నుంచి గోదారంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు



ఎదులాబాద్‌లోని శ్రీగోదారంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానం

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయ కస్వామి దేవాలయంలో ఈనెల 4 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ వంధపారంపర్య ధర్మకర్త టిపి.లక్ష్మణాచార్యులు తెలిపారు. ఉత్తర శ్రీవిల్లిపుత్తూరుగా ఖ్యాతిగాంచి గరుధాద్రిక్షేత్రంగా ప్రసిద్ధిచెందిన శ్రీఘోదారంగనాయకస్వామి ఆలయంలో ప్రతి యేటా శ్రావణమాసంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, ఈయేడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ తిరువడందం పోరెత్తి వంశపారంపర్య ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈనెల 4న విస్వక్సేనారాధన, పుణ్యాహావాచనం, ఋత్విక్‌కరణ, అంకురార్పణ, 5న నిత్యవిధి, ధ్వజారోహణం, బరిపూజ దేవతాహ్వానం, 6న నిత్యవిధి, స్వామి శేషవాహనసేవ, సాయంత్రం హనుమంతసేవ, 7న బుధవారం నిత్యవిధి, అశ్వవాహన సేవ, 11 గంటలకు అండాల్ (గోదాదేవి) తిరునక్షత్రం అభిషేకం, సాయంత్రం గజవాహన సేవ, 8న ఉదయం 11 గంటలకు గోదారంగనాయకస్వామి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు గరుడసేవ, 9న నాగుల పంచమి సందర్భంగా నిత్యవిధి, సాయంత్రం 7 గంటలకు దివ్యవిమాన రథోత్సవం, 10న మహాపూర్ణా హుతి, దేవతోద్వాసన, ద్వాదశారాధన, శ్రీపుష్పయాగం, సాయంత్రం గాంధోళీ ఉత్సవం, చక్రతీర్థం, 11న నిత్యవిధి, స్వామి వారి ఘటాభిషేకం, మహాధాశీర్వచనం తదితర పూజలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని లక్ష్మణాచార్యులు కోరారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**మండల విద్యాదికారి వెంకటయ్య గౌడ్**

**పెద్దేముల్, జులై 31, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండల విద్యాదికారి వెంకటయ్యగౌడ్ అన్నారు. బుదవారం మండలంలోని పెద్దేముల్‌తాండా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సంగప్ప పదవి విరమణ కార్యక్రమానికి యంఈఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా యంఈఓ వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్యార్థులను ఉన్నత స్థానానికి తీర్చిదిద్దిన సంగప్పఅభినందనీయులని అన్నారు. విద్యాభివృద్ధికి సంగప్ప చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనతి కాలంలోనే విద్యార్థుల, తల్లిదండ్రుల,అధికారుల మన్ననలు పొందిన వ్యక్తి సంగప్ప అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు సునిత, నర్సింగ్‌రావు, బోజప్ప,అక్కమహాదేవి, అన్నపూర్ణ, నర్సి రెడ్డి, గోబ్రియానాయక్, మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్, ప్రదానకార్యదర్శి నవీన్‌కుమార్, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు ద్యావరి నరేందర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, బందెప్ప, గోపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



పదవి విరమణ పొందిన సంగప్పను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ సైదులు, ఎస్ఐ శేఖర్

## సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై అవగాహన

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో సీఐ సైదులు, ఎస్ఐ శేఖర్‌లు విజిబుల్ పోలిసింగ్‌లో భాగంగా సైకిల్‌పై వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈసందర్భంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. సైబర్‌నేరాలతో జరుగుతున్న ఆర్థిక నష్టాలు, డ్రగ్స్‌తో యువత జీవితాలకు కల్గుతున్న నష్టాలను తెలియజేశారు. విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో సైబర్ నేరాలకు గురికాకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని వారు తెలియజేశారు.

## రైతులకు కలెక్టర్ ఋణమాఫీపత్రాల పంపిణీ

**-సొసైటీ రైతులకు వారంలో మాఫీపత్రాలు**



ఋణమాఫీ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్ రాంరెడ్డి, డైరక్టర్లు

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన రెండో విడత రైతు ఋణమాఫీ కార్యక్రమంలో ఘట్‌కేసర్ సొసైటీ చైర్మన్, డైరక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు ఋణమాఫీ కార్యక్రమంలో భాగంగా ఇటీవల మొదటి విడత లక్ష రుపాయల వరకు చేయగా రెండో విడత లక్ష నుంచి లక్షన్నర రుపాయల వరకు అమలు చేసింది. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా రైతులకు ఋణమాఫీ పత్రాలను అందజేశారు. జాతీయ బ్యాంకుల్లో వ్యవసాయ ఋణాలు పొందిన రైతులకు ఋణమాఫీ అమలు అవుతుందని సహకార సంఘాల ద్వారా ఋణాలు తీసుకున్న వారికి ఆడిట్ పూర్తి కాగానే వారం రోజుల్లో ఋణమాఫీ పత్రాలు వస్తాయని అధికారులు తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులు, బ్యాంకర్లతో పాటు ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, వైఎస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, ఎండి.రాహుల్, యుబిఐ మేనేజర్ వివేక్, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, గోపు బాల్‌రాజ్ యాదవ్, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మికునికి విముక్తి

**యాజమానిపై కేసు నమోదు**

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** మైనర్‌బాలుడితో పని చేయిస్తున్న కురగాయల దుకాణ యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆపరేషన్ మూస్కన్‌లో భాగంగా ఎక్స్ టీమ్ బృందం సభ్యులు దుకాణాలను పరిశీలించారు. బస్‌టెర్మినల్ పరసరాల్లో తిరిగి చూడగా శ్రీనివాస కూరగాయల దుకాణంలో ఓబాలుడు పని చేస్తుండటాన్ని టీం సభ్యులు గమనించారు. దీంతో ఆశ్రయ్ ఆర్గనైజేషన్ ఫీల్డ్ ఆఫీసర్ దన్వాడ రమేశ్ (25) ఫిర్యాదు చేయగా ఘట్‌కేసర్ పోలీసులు చేరుకొని బాలుడిని ప్రశ్నించి వివరాలు సేకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా కార్లెంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన బాలుడు (16) ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ సన్‌షైన్ పార్క్ వద్ద ఉంటూ శ్రీనివాస కూరగాయల దుకాణంలో గత పది రోజులగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పని చేస్తున్నట్లు గుర్తించారు. రోజుకు రూ.500లు కూలీ చొప్పున బాలుడికి డబ్బులు ఇచ్చి పని చేయిస్తున్నారని బాలుడికి పని నుంచి విముక్తి కల్పించి కొండాపూర్‌కు చెందిన దుకాణ యజామాని పసుపులేటి శ్రీనివాస్ (44)పై బాలకార్మిక నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని సీఐ సైదులు తెలిపారు. మైనర్ బాలబాలికల చేత ఎవరైనా పనలు చేయిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** భార్యతో గొడవపడి ఓవ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. జవహారనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీనగర్‌కు చెందిన కాలి అయిలయ్య (65) సోమవారం రాత్రి ఘట్‌కేసర్‌కు చేరుకొని మాధవరెడ్డి వంతెన వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు పాల ్పడ్డారు. గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి మృతిచెందాడని సికింద్రాబాద్ డీవైఎస్ఎస్‌కు సమాచారం రావడంతో జిఆర్‌పీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడు అయిలయ్య భార్యతో గొడవ పడి ఇక్కడికి వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య నలుగురు పిల్లలు ఉన్నారని ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

## ఎన్ఎన్ఆర్‌జీఐలో సమర్థవంతమైన భోధనపై కార్యశాల



ఎన్ఎన్ఆర్ఈఎస్‌జీఐ సెమినార్‌లో పాల్గొన్న శిరీష, డైరక్టర్ కృష్ణారెడ్డి, డీన్లు

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** విద్యార్థులను విశిష్టత సాధించేలా ప్రేరేపించడానికి అవసరమైన నైపుణ్యాలతో ఉపాధ్యాయులను సన్నద్ధం చేయాలని ఆంగ్ల ప్రొఫెసర్ డాక్టర్ ఐ.శిరీష అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత కళాశాలలో బుధవారం 21వ శతాబ్దపు సమర్థతలతో సమర్థవంతమైన బోధనపై ఉపాధ్యాయులకు రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఆగష్టు 2వరకు నిర్వహించే ఈకార్యశాలలో ఆంగ్ల ప్రొఫెసర్ శిరీష విచ్చేసి ప్రారంభించారు. విద్యారంగం నిరంతరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు 21వ శతాబ్దపు సమర్థతలకు అనుగుణంగా మారడం ఎంతో అవసరమని దీనిని గుర్తించి మానవీయ శాస్త్రాలు, విజ్ఞాన శాస్త్రాల విభాగం నుంచి ఆంగ్ల ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో సమకాలీన సమర్థతమైన ద్వారా భోధన సమర్థతను మెరుగు పరచడానికి అంకితమైన రెండు రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించినట్లు కళాశాల డైరక్టర్ డాక్టర్ సివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఉపాధ్యాయుల వృత్తి వికాసానికి సంస్థ కట్టుబడి ఉందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దిడంలో ఉపాధ్యాయులు పోషించే కీలకపాత్రను ఆయన వివరించారు. ఈసందర్భంగా ఆయా విభాగాల డీన్లు, అధిపతులు మాట్లాడుతూ సంబంధిత అ ంశాలపై అవగాహన కలి ్పంచారు. ఈకార్యక్రమంలో మానవీయ శాస్త్రాలు, విజ్ఞానశాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్, ఫార్మసీ డీన్ డాక్టర్ చిన్నాల కృష్ణమోహన్, మేనేజ్‌మెంట్ సైన్సెస్ కళాశాల డీన్ డాక్టర్ టి.రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొనా ్నరు.



## వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**డిఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ ఐబీ స్వర్ణలత**

**కేశంపేట, జులై 31, ప్రభాతవార్త :** వనమహోత్సవంలో మహిళలందరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి రాజారత్నం పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని అల్వాల గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సవేశానికి ముఖ్య అతిధిగా డిఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ స్వర్ణలత మండల ప్రత్యేక అధికారి రాజారత్నం మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాలలో మహిళలందరూ కలిసి మొక్కలు నాటాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపిం చకుండా ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం డిఆర్డిఏ డిపిఎంఐబి మహిళా శక్తి కార్యక్రమా ల గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో మండల డిఆర్డిఏ ఏపిఎం భగవంతు మండల మహిళా కార్య దర్శి సుగుణమ్మ కోశాధికారి గీత సిపిఓ ఆడిటర్ యాదగిరి సీసీలు వివోఏలు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆటో, లారీ ఢీకొని యువకుడి మృతి

**పెద్దేముల్, జులై 31, ప్రభాతవార్త:** ఆటో లారీ ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం..యాలాల్ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన బైండ్ల రాములుకు ముగ్గురు సంతానం ఉన్నారు. అందులో ఇద్దరు కొడుకులు అయిన నవీన్, నరేందర్‌లను తన స్వగ్రామంలో ఉంచి వారిద్దరిని చదివిస్తున్నాడు. బైండ్ల రాములు తన బార్య లక్ష్మితో కలిసి హైదరాబాద్‌లోని అజిజ్‌నగర్‌లో కూలిపనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. బుదవారం తన కొడుకు నవీన్( 17)నుఅతడి స్నేహితుడు అఖిల్ పుట్టిన రోజు కావడంతో అతడి స్నేహితులు, గ్రామస్థులైన కుర్వ అఖిల్, పూజిత, సరిత, మరో ఇద్దరు కలిసి బోయినిశ్రీకాంత్‌కు చెందిన ఆటో నెం టిఎస్34, టి1943ను అఖిల్ డ్రైవింగ్ చేస్తు కోటపల్లిప్రాజెక్టుకు తీసుకెళుతుండగా పెద్దేముల్ మండలంలోని కందనెల్లిపై జంక్షన్ వద్ద వారి ఎదురుగా సరైన రూట్లో వస్తున్న లారీ ఏపి39యుక్యూ1133ను అఖిల్ అతివేగంగా, అజాగ్రత్తగా ఆటోను నడిపి లారీ వెనుకటైర్ భాగంలో ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న నవీన్ ఆటో నుంచి కింద పడగ తలకు తీవ్రగాయమైంది. దీంతో నవీన్‌ను తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిక్షించి అప్పటికే మృతిచెందాడని తెలిపారు. ఆటోను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి తన కొడుకు మృతికి కారణమైన అఖిల్‌పై చర్య తీసుకోవాలని మృతుడి తండ్రి రాములు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు : తహసీల్దార్



తహశీల్దార్ కార్యాలయ అటెండర్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్

**కొడంగల్,జూలై 31ప్రభాతవార్త** విధి నిర్వహణలో అంకిత భావంతో సేవలు అందించే ఉద్యోగులకు సమాజంలో ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు.స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందుతున్న రాములును తహశీల్దార్ విజయ్‌కుమార్,డిప్యూటీ తహశీల్దార్ నర్సిములుతో పాటు కార్యాలయ సిబ్బంది గోపాల్ తదితరులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా తహశీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని,విధి నిర్వహణలో వారు చేసిన సేవలతో సమాజంలో ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు.రాములు తన విధి నార్వహణలో 24 సంవత్సరాల పాటు ఎలాంటి మచ్చ లేకుండా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు.పదవి విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని అన్నారు.అలాగే స్దానిక కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో కాంగ్రేస్ మైనార్టీ నాయకులు ఎస్ ఎం.గౌసన్,అసీఫ్‌ఖాన్‌లతో పాటు హస్నాబాద్‌కు చెందిన హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

**జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సన్మానం**

కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న తిరుమల వెంకటేశ్వర్లు పదవి విరమణ పొందడంతో బుధవారం పాఠశాలలో ఎంఈఓ రాంరెడ్డి, ఉపాధ్యాయ బృంధం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎంఈఓ రాంరెడ్డి మాట్లాడుతు ప్రధానో పాధ్యాయులుగా తిరుమల వెంకటేశ్వర్లు విద్యాబోధనలో అంకిత భావంతో విధులు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాదా ్యయులు నరసింహులు, ఉపాద్యాయులు కరుణాకర్,మురళీ, కేసీ. వెంకటేష్,ఆర్. అనందర్‌రావు,గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావం పెంపొందించు కోవాలి

**మాజీ ప్రజాప్రతినిధులు రాజిరెడ్డి,లక్ష్మయ్య**

**దోమ.జులై 31.ప్రభాతవార్త.** ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని దోమ మండలసర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ బోయిని లక్ష్మయ్యలు పేర్కొన్నారు.బుదవారం దోమ మండలంలింగన్‌పల్లి గ్రామశివారులో నూతనంగానిర్మించిన పోచమ్మ ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగ లింగన్‌పల్లి గ్రామపెద్దలు నిర్వాహకులు పోచమ్మతల్లి విగ్రహప్రతిష్టాపనలో భాగంగా హోమాలు ప్రత్యేకపూజలు పురోహితులు శేషాద్రిరావ్ జరిపి అనంతరం విగ్రహ ప్రతిష్టాపన జరిపారు. గ్రామము నుండి బ్యాండు మేళాలతో,డప్పులతో బోనాలను ఉరేగింపు చేసి పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామపెద్దలు ఏర్రోల్లగోపాల్, మైసవెంకటయ్య, కొండనినర్సిం లు, మొగులయ్య,రాములు, నాగనిహన్మయ్య, పిట్లనర్సిలు, అంజ నేలు, బోయిని బుచ్చయ్య,వెంకటయ్య, విగ్రహదాత నర్సిలు,నరేష్, గ్రామపెద్దలు,యువకులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, జూలై 31 ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో నూతన బ్యాంకు శాఖలు ఏర్పాటు కావడం హర్షణీయమని అమీన్‌పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు.బుధవారం మున్సిపల్‌పరిధిలోని నవ్యకాలనీ చౌరస్తాలో నూతనం గా ఏర్పాటు చేసిన ఈనాడు బ్యాంకు శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నుండి మున్సిపాలిటీ గా ఎదిగిన అమీన్‌పూర్ మున్సిపల్ పరిధలో ప్రజల సౌకర్యార్థం వివిద బ్యాం కులు తమ శాఖలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు ఛైర్మన్ గోపీచంద్, సీఈవో తులసిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.